# ముళ్ళపూడి ఎస్ టి కాలనీ వాసులకు అండగా వే ఫౌండేషన్






**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,అక్టోబర్ 25**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ముళ్ళపూడి ఎస్టి కాలనీ నందు సుమారు 60 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి. గత వారం రోజులుగా కురుస్తున్నటువంటి విస్తారమైనటువంటి వర్షాల కారణంగా ఇబ్బంది పడుతున్నారని జనమాల గురవయ్య ద్వారా వే ఫౌండేషన్ వారికి సమాచారం అందించారు.వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పైడి అంకయ్య వెంటనే స్పందించి 60 కుటుంబాలకు సరిపడా బియ్యము కూరగాయలు పాలు బ్రెడ్ అందించారు. ఈ సందర్భంగా పైడి అంకయ్య మాట్లాడుతూ ప్రకృతి విపత్తు ఎప్పుడు జరిగినా కూడా వే ఫౌండేషన్ దాతల సహాయం ద్వారా సహాయ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి కూరగాయల్ని అందించిన రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ గారికి, పిల్లలకి పాలు బ్రెడ్ అందించినటువంటి ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ తహసున్నిస్సా బేగం గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, మండల కార్యదర్శి శివకుమార్,ప్రజానాట్య మండలి కార్యదర్శి గురువయ్య,ఏఐఎస్ఎఫ్ ముని చందు,, జనార్దన్ పాల్గొన్నారు.

# మైనింగ్ కార్మికుల సమస్యలపై జాతీయ ఎస్.సి, ఎస్టీ కమిషన్ దృష్టి సారించాలి..బిజెఎమ్మెస్




**గూడూరు, పెన్ పవర్,అక్టోబర్ 25**

జాతీయ ఎస్.సి, ఎస్టీ కమిషన్ సభ్యులు జాటావత్తు హుస్సేన్ నాయక్ ను మహబూబాబాద్ లోని ఆయన స్వగృహంలో బిజెఎమ్మెస్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మైనింగ్ పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యలను వివరిస్తూ, ముఖ్యంగా ఎం.డి.ఎల్‌లు పునరుద్ధరించాలంటూ విజ్ఞప్తి చేశారు. ప్రతినిధులు పేర్కొంటూ, ఎం.డి.ఎల్‌ల మూసివేత కారణంగా అనేక మంది మైనింగ్ కార్మికులు వలసకు గురవుతున్నారని, వారి జీవనోపాధి కష్టాల్లో పడిందని తెలియజేశారు. దీనిపై స్పందించిన జాటావత్తు హుస్సేన్ నాయక్, ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే త్వరలో గూడూరు, నెల్లూరు జిల్లాలను పర్యటించి మైనింగ్ కార్మికుల పరిస్థితులను సమీక్షించి నివేదికను కేంద్రానికి సమర్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెఎమ్మెస్ జాతీయ కార్యదర్శి మద్దిశెట్టి శ్యాముల్, బిజెఎమ్మెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నాలి మధుసూదన్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర బిజెఎమ్మెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ బిజెఎమ్మెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లి కోటేశ్వరరావు, బివైఎస్సెస్ రాష్ట్ర కార్యదర్శి మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ మేకా శివకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 30 నుండి నవంబర్ 1 వరకు శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం

**తిరుపతి/పెన్ పవర్ / అక్టోబర్ 25**

టీటీడీ ఆధ్వర్యంలో అక్టోబర్ 30వ తేది నుండి నవంబర్ 1వ తేదీ వరకు తిరుమల ఆస్థాన మండపంలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం ఘనంగా జరుగనుంది. అక్టోబర్ 30, 31వ తేదీలలో మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 4 గంటల వరకు భజన మండళ్లతో నామ సంకీర్తన, సామూహిక భజన, ధార్మిక సందేశాలు, మహనీయులు మానవాళికి అందించిన ఉపదేశాలు తెలియజేస్తారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు సంగీత విభావరి, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. నవంబర్ 1న ఉదయం 8.30 గంటలకు సామూహిక నామ సంకీర్తన, ఉదయం 9.30 గంటల నుండి స్వామిజీలు ధార్మిక సందేశం ఇవ్వనున్నారు. అక్టోబర్ 31వ తేదీ ఉదయం 4.30 గంటలకు అలిపిరి పాదాల మండపం వద్ద మెట్లపూజ నిర్వహిస్తారు. అనంతరం వేల సంఖ్యలో వచ్చే భజన మండలి సభ్యులతో సాంప్రదాయ భజనలు చేస్తూ సప్తగిరీశుని చేరుకుంటారు. పూర్వం ఎందరో మహర్షులు, రాజర్షులు శ్రీ పురందరదాసులు, శ్రీ వ్యాసరాజయతీశ్వరులు, శ్రీమాన్ అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు లాంటి మహనీయులు భక్తిప్రపత్తులతో వేంకటాద్రి పర్వతాన్ని ఎక్కి అధిరోహించి ధన్యులయ్యారు. అలాంటివారి




అడుగుజాడలలో నడిచి ఆ దేవదేవుని కృపకు అందరూ పాత్రులు కావాలనే ఉన్నతాశయంతో మెట్లోత్సవ కార్యక్రమాన్ని దాస సాహిత్య ప్రాజెక్టు చేపట్టింది.

# మనమిత్ర వాట్సాప్ యాప్ పై అవగాహన కార్యక్రమం

**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) అక్టోబర్ 25**

రాష్ట్ర మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్,మరియు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలారాణి ఆదేశాల మేరకు మున్సిపల్ కమీషనర్ జి. శ్రావణ్ కుమార్ ఆద్వర్యంలో మన మిత్ర వాట్సప్ సర్వీసెస్, ప్రజ్ఞా యాప్ మరియు పుర మిత్ర యాప్ పై శనివారం మున్సిపల్ కార్యాలయంలో అవగాహన" కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కమిషనర్ జి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మెప్మా యొక్క వివిధ రకాల సేవలు ప్రతి మహిళా తెలుసుకునే విధముగా మన మనమిత్ర వాట్సప్ యాప్ సేవలు




రూపొందించినట్లు వెల్లడించారు.మెప్మా సేవలే కాకుండా అన్ని రంగాల సేవలను తెలుసుకోనే విధముగా ఉందని అన్నారు. ప్రజ్ఞా యాప్ ద్వారా మెప్మా మహిళలు డిజిటల్ లిటరసీ మాడ్యూల్, ఫేవరెట్ కోర్సులు, స్కిల్ ఫోకస్ కోర్సులు అభ్యాసకుల శిక్షణ పురోగతి స్కోరింగ్ వివరాలు మొదలగునవి కోర్సులో శిక్షణ పొంది అభివృద్ధి చెందవచ్చు అన్నారు. అనంతరం కమీషనర్ చేతుల మీదుగా ఎల్ హెచ్ పి ప్రామోషనల్ సెల్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఫణికుమార్, ఐ.బి.అంకయ్య, మెప్మా సిబ్బంది, పట్టణ సమాఖ్య పదాదికారులు, రిసోర్స్ పర్సోన్స్, డిజి లక్ష్మిలు మరియు హెల్త్ రిసోర్స్ పర్సోన్స్, డి ఆర్ పి జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## భీమా రంగంలో ఎఫ్.డి.ఐ పెంపుకు వ్యతిరేకం




**పలమనేరు,పెన్ పవర్, అక్టోబరు 25**

భీమా రంగంలో ఎఫ్.డి.ఐ పెంపుకు వ్యతిరేకమని అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం సభ్యులు స్పష్టం చేశారు. శనివారం పలమనేరు ఎల్ఐసి కార్యాలయంలో 1వ వార్షిక జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా సభ్యులు మాట్లాడారు.బీమా పరిశ్రమలో భవిష్యత్ సవాళ్ల గురించి చర్చిస్తూ,భీమాలో ఎఫ్డిఐ పెంపును వ్యతిరేకిస్తున్నామని, అలాగే కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇందులో అధ్యక్షులు కమాండర్ వి.మునిరాజ్, కార్యదర్శి కమాండర్ గౌరీశంకర్ రెడ్డి,నెల్లూరు డివిజన్ నాయకులు మరియు నగర నాయకులు కమాండర్ గిరిధర్ గుప్తా మరియు స్థానికులు పాల్గొన్నారు.

## రైలు ఎక్కే సందర్భంలో ప్రమాదవశాత్తు గుర్తులు తెలియని వ్యక్తి మృతి.



**తిరుపతి/ పెన్ పవర్ /అక్టోబర్ 25**

తిరుపతి రైల్వే పోలిస్టేషన్ పరిధి లో ప్లాట్ఫారం నెంబర్ 5 , రేణిగుంట వైపు తిరుపతి నుండి కొల్హాపూర్ వెళ్ళు హరిప్రియ ఎక్స్ప్రెస్ రాత్రి 9.45 నిమిషాలకు బయలుదేరి వెళుతున్నప్పుడు రైలు ఎక్కే సందర్భంలో ఒక గుర్తులు తెలియని మగ వ్యక్తి వయసు 45 సంవత్సరములు ప్రమాదవశాత్తు కాలుజారి ట్రైన్ కు ప్లాట్ఫారంకు మధ్యలో మధ్యలో పడి శరీరం రెండు ముక్కలై మరణించినాడు అతని వద్ద ఎలాంటి ఆచూకీ గాని గుర్తింపు ఆధారాలు లభించలేదు తిరుపతి రైల్వే స్టేషన్ మాస్టర్ వారిచ్చి న పిర్యాదు మేరకు రైల్వే పోలీస్ హెడ్ కాన్స్టేబుల్ సురేష్ వారిచే కేసు ను నమోదు పరిచి మృతదేహాన్ని మెడికల్ కాలేజీ మార్చురి కి తరలించి భద్రపరచటం జరిగినది మృతుని వద్ద ఎలాంటి చిరునామా. గుర్తింపు. ఆధారాలు లభించలేదు. ఎవరైనా గుర్తించిన యెడల తిరుపతి రైల్వే పోలీస్ వారిని సంప్రదించ వలసినదిగా కోరడమైనది తిరుపతి 9440627638 ఇన్స్పెక్టర్, 8886781045 సురేష్.

## స్వర్ణముఖి నది ప్రమాదంలో ముమ్మర గాలింపు చర్యలు కొనసాగింపు



**తిరుపతి/పెన్ పవర్/అక్టోబర్ 25**

తిరుపతి వేదాంతపురం సమీపంలోని స్వర్ణముఖి నదిలో నిన్న (24.10.2025) చోటుచేసుకున్న దుర్ఘటనలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ ఘటనలో మృతిచెందిన చిన్నారుల మూడు మృతదేహాలను ఇప్పటికే గుర్తించడం జరిగింది. జిల్లా ఎస్పి శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్. గారు మరియు చంద్రగిరి ఎమ్మెల్యే శ్రీ నాని గారు సంఘటనా స్థలంలో స్వయంగా పర్యవేక్షిస్తూ, సహాయక చర్యలను పటిష్ఠంగా కొనసాగించేందుకు నిరంతర మార్గదర్శకాలు ఇస్తున్నారు.జిల్లా ఎస్పీ గారు స్వయంగా రక్షణ చర్యలను సమీక్షిస్తూ, ప్రతి చిన్న అవకాశం వదలకుండా గాలింపు చర్యలను నిరంతరాయంగా కొనసాగించాలని సూచించారు. ఆయన ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, ఫైర్ సర్వీస్ బృందాలు కలిసి రాత్రి అంతా గాలింపు చర్యలను చేపట్టాయి. డ్రోన్‌ల సాయంతో నది పరిసర ప్రాంతాలను విస్తృతంగా పరిశీలిస్తూ, మిగిలిన బాధితుల అన్వేషణ పనులు వేగంగా సాగుతున్నాయి. జిల్లా ఎస్పీ గారు ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబాలకు పూర్తి సహాయాన్ని అందిస్తామని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి



**సీతారాంపురం పెన్ పవర్డఅక్టోబర్ 25**

సీతారాంపురం మండలం లోని పలు గ్రామాల్లో శనివారం ఉదయం నాగుల చవితి పండుగను మహిళలు ఘనంగా జరుపుకున్నారు సీతారాంపురంలోని అంకాలమ్మ దేవాలయంలోని నాగ శిలల వద్ద మరియు గన్నవారిపల్లెలోని ప్రసిద్ధిగాంచిన నాగారప్ప పుట్ట దగ్గర మహిళలు ఉదయం నుంచే పొట్టని పిల్లలని అలంకరించి భక్తిశ్రద్ధలతో నోములు నోచుకున్నారు. నాగల చవితి పండుగ మహిళలకు ఎంతో ప్రత్యేకమైనది కాబట్టి ఈ పండగను భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు.

## పీఎంఎంవీవై పై అవగాహన తప్పనిసరి

**ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్. షాను**



**సీతారాంపురం పెన్ పవర్డఅక్టోబర్ 25**

ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకంపై అంగన్వాడీ కార్యకర్తలు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఐసీడిఎస్ సూపర్వైజర్ షేక్ షాను అన్నారు. ఆమె శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అర్హులైన గర్భిణీలు పాలిచ్చే తల్లులను పి ఎం ఎం వి వై పథకంలో చేర్పించేలా చేయడం అంగన్వాడీ కార్యకర్తల ప్రధాన బాధ్యత అన్నారు. పథకం లక్ష్యాలు, ఆర్థిక ప్రయోజనాలు,అర్హత ప్రమాణాలు, దరఖాస్తు ప్రక్రియపై సమగ్రంగా వివరించి అవగాహన కల్పించారు. మొదటి బిడ్డ కోసం ఆర్థిక, పోషకాహార మద్దతును అందించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమన్నారు. తొలి విడతగా ఏ ఎన్ సీ చేయించుకున్న తర్వాత రూ.3వేలు, రెండో విడత రూ. 2వేలు బిడ్డ పుట్టిన తర్వాత మొదటి 14 వారాల రోగనిరోధకత పూర్తయ్యాక ఇస్తారన్నారు. మొదటి బిడ్డకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి పాఠశాలలకు కుర్చీల బహుకరణ.... తులబందల సురేష్



**సీతారామపురం పెన్ పవర్డఅక్టోబర్ 25**

సీతారామపురం మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న 3 అంగన్ వాడి పాఠశాలలకు సుమారు 50 కుర్చీలను జనసేన నాయకుడు తులబందుల సురేష్ సమకూర్చారు. మండల టిడిపి కోఆర్డినేటర్ చింతల శ్రీను, మండల జనసేన నాయకుడు భోగినేని కాశీరత్తయ్యల చేతుల మీదుగా పాఠశాలల టీచర్లకు కుర్చీలను అందించారు. ఈ సందర్భంగా తులబందుల సురేష్ ను స్థానిక నాయకులు అభినందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యవారి పల్లి పంచాయతీ అభివృద్ధిలో భాగస్వామ్యం అవడం ఎంతో సంతోషంగా ఉందని గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలను సొంత నిధులతో చేపట్టానని భవిష్యత్తులో కూడా అనేక కార్యక్రమాలను చేపడతానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పిన్నిబోయిన రమణయ్య, పిడతల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ మేధస్సు - ఎంబీఏ మార్కెటింగ్ దాని ప్రభావంపై సదస్సు

**పలమనేరు,పెన్ పవర్,అక్టోబరు 25,**

కృత్రిమ మేధస్సు ద్వారా ఎంబీఏ మార్కెటింగ్ పై ఎలాంటి ప్రభావం కలుగుతుంది అనే అంశంపై గంగవరం మండలంలోని మదర్ థెరిసా ఎంబీఏ కళాశాలలో జాతీయ వర్క్ షాపు జరిగింది.ఈ సదస్సులో బెంగళూరుకు చెందిన హైపర్ ఫోర్స్ టెక్నాలజీ సీఈఓ సుదర్శన్ పాల్గొని కీలక ఉపన్యాసము చేశారు.మార్కెటింగ్ లో కృత్రిమ మేధస్సు ద్వారా జరగబోయే పరిణామాలు ఎలా ఉంటాయి,దానిని ఎలా ఎదుర్కోవడానికి తగిన సామర్థ్యాన్ని ఎలా పెంచుకోవాలి అనే విషయాలను ద్వితీయ సంవత్సరం ఎంబీఏ విద్యార్థులకు ఆయన వివరించారు.అలాగే విద్యార్థులు అడిగిన సందేహాలను కూడా ఆయన నివృత్తి చేసారు.అనంతరం కళాశాల తరపున ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాన్డెంట్ రవీంద్ర బాబు,చైర్మన్ ఎమ్.ఆర్.సునీల్,కళాశాల డైరెక్టర్ రాజేంద్రరెడ్డి, ప్లేస్ మెంట్ ఇంచార్జి రెడ్డి ప్రసాద్,ఎంబీఏ విభాగం హెచ్ఓడి వీణ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



# వైయెస్సార్‌సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ విడుదల



**గూడూరు, పెన్ పవర్ అక్టోబర్,25**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరగనున్న వైయెస్సార్‌సీపీ ప్రజా ఉద్యమం కు సంబంధించిన పోస్టర్‌ను గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కన్వీనర్ మల్లు విజయ్‌కుమార్ రెడ్డి, ఊటుకూరు మహేంద్ర రెడ్డి, చేవూరు విజయమోహన్ రెడ్డి తదితర మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 28వ తేదీ,గూడూరులో నిర్వహించనున్న ప్రజా ఉద్యమ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, యువత మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్లా శ్రీనివాసులు రెడ్డి, పాలెపు గోపాల్, ముప్పాళ్ళ పెంచలరాజు,అల్తాఫ్,చల్లా తిరుపాలయ్య, మెడనూలు రవీంద్ర రెడ్డి, సూళ్లూరు కృష్ణయ్య, శేషారెడ్డి ధనుంజయ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తదితర వైయెస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వేడుకలు ఘనంగా నాగుల చవితి





**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ అక్టోబర్. 25**

నాగుల చవితి సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెంలోని పలుచోట్ల ప్రజలు భక్తి శ్రద్ధలతో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి భక్తులను పెద్ద ఎత్తున హాజరై నాగదేవతలను పూజించి సంప్రదాయ పూజ కార్యక్రమాలు నిర్వహించారు గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో మహిళలు యువత పెద్ద సంఖ్య నాగరాజు స్వామి సేవలు సమర్పించారు ఈ పండగలో మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు మహిళలు నాగదేవతకు పాలు పోసి పూజలు చేయగా భక్తులను పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఆలయం పరిసరాలు పూలతో అలంకరించబడి పండుగ వాతావరణం నెలకొంది చిన్నారులు మహిళలు యువతను ఆనందంగా పాల్గొని పండగను ఉత్సాహంగా జరుపుకున్నారు గ్రామస్తులు శ్రద్ధ భక్తులతో నాగరాజు స్వామి సేవలు సమర్పించారు.

# దూసుకు వస్తున్నా మంతా తుఫాన్...

## పెళ్లకూరు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. ఎస్ ఐ కె.నాగరాజు..

**పెళ్లకూరు, పెన్ పవర్, అక్టోబర్ 25**

అక్టోబర్26,27,28,29 తేదీలలో చాలా కీలకమైన రోజులు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మండల ప్రాంతంలో స్వర్ణముఖి నది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో నది పరివాహ గ్రామాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి. మండలంలో చెరువులో నిండుకుండలను తలపిస్తున్నాయి. ఎవరు చేపలకు గాని సరదా ఈత గాని వెళ్లకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఏదైనా ప్రమాదకరమైన పరిస్థితులు ఎదురైనప్పుడు100,112 కాల్ చేసి సమాచారం ఇవ్వాలి పోలీస్ శాఖ నుండి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాము. మండల ప్రజలు కూడా జాగ్రత్త పాటించాలని ఎస్ ఐ కె. నాగరాజు తెలియజేశారు



# ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలు మేరకు





**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 25.**


బుచ్చి మున్సిపాలిటీలో మూడో వార్డు దుర్గా నగర్లో భారీ వర్షాలు నేపథ్యంలో లోతట్టు ప్రాంతంలో కాలువ గట్లు సరిగా లేకపోవడం వల్ల రేబాల కాలువ పొంగి రోడ్లపైకి, ఇళ్లల్లోకి, నీరు ప్రవహించడంతో ,ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆ ఏరియా కౌన్సిలర్ ప్రత్యూష గారు చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి గారికి తెలియజేశారు.. చైర్ పర్సన్ గారు కోవూరు శాసన సభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ గారితో కలిసి ఆ ఏరియా ను సందర్శించి పెద్ద ప్రో క్లైనర్ (200) ను పిలిపించి యుద్ధ ప్రాతిపదికన కాలువను తీపించడం జరిగిందని తెలియజేశారు... వర్షాల నేపథ్యంలో పిల్లలు వృద్ధులు ఇంట్లోనే ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రావద్దని తెలియజేశారు.. వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది కలిగితే వాటిని వెంటనే పరిష్కరించమని మన ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ తో పాటు మున్సిపల్ కమిషనర్ డి బాలకృష్ణ గారు, ఏఈ పూజిత గారు, పాల్గొన్నారు.

# క్యూఆర్ కోడ్‌తో నకిలీ మద్యానికి చెక్ : ఎమ్మెల్యే బొజ్జల







**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,అక్టోబర్ 25 :**

నకిలీ మద్యాన్ని అరికట్టడంపై ప్రభుత్వం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ మేరకు శ్రీకాళహస్తిలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హాజరై కరపత్రాల ఆవిష్కరించారు. అనంతరం మద్యం బాటిళ్ళు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి పరిశీలించారు. నాణ్యమైన మద్యం కొనుగోలు చేయడానికి ప్రతి ఒక్కరూ క్యూఆర్ కోడ్ వినియోగించాలని ఆయన సూచించారు

# ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలి.

## న్యాయమూర్తి విక్రమ సింహ.



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) అక్టోబర్ 25**

ఖైదీలు నేర ప్రవృత్తికి దూరంగా సత్ ప్రవర్తన కలిగి ఉండాలని అడిషనల్ ఫస్ట్ క్లాస్ జుడీషియల్ మెజిస్ట్రేట్ విక్రమ సింహ పిలుపు నిచ్చారు. శనివారం కావలి మండల న్యాయసేవా అధికారిక సంస్థ ఆధ్వర్యంలో కావలి సబ్ జైల్ నందు ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఆయన ఖైదీల కేసుల పూర్వపరాలను అడగి తెల్సుకున్నారు. అవసరమైన వారికి ఉచిత న్యాయ సలహాలు, సహాయం అందించ నున్నట్లు వెల్లడించారు. వారికి అందిస్తున్న మెనూ వివరాలను అడిగి తెల్సుకున్నారు. ఇందులో భాగంగా లోక్ అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి మాట్లాడుతూ ఖైదీలు వ్యసనాలకు, నేరాలకు దూరంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమం లోవజైలు సూపరింటెండెంట్ చిన్న సుబ్బయ్య, లోక్ అదాలత్ సిబ్బంది, జెలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పోలేరమ్మ తల్లి తిరునాళ్లు

**సీతారాంపురం పెన్ పవర్ అక్టోబర్ 25**

సీతారాంపురం మండలంలోని పోకల వారి పల్లి గ్రామంలో ఆదివారం ఉదయం సీతారామచంద్రస్వామి మరియు గ్రామ దేవత పోలేరమ్మ తల్లి వార్షిక గ్రామోత్సవ తిరునాళ్ల గ్రామస్తులు ఘనంగా ప్రారంభించారు. ఉదయం నుంచి గ్రామంలోని మొదట పోతురాజు స్వామికి బొడ్డురాయికి గ్రామస్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఆ తర్వాత సీతారామచంద్రస్వామి ఆలయంలో అభిషేకాలు హోమాలు నిర్వహించారు పోలేరమ్మ ఆలయంలో అదేవిధంగా అభిషేకాలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. అదేవిధంగా ఆదివారం నాడు శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం జరుగుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో



గ్రామంలోని ప్రజలు చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న భక్తులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆలయ కమిటీ తెలిపారు.

# సమస్యలను పరిష్కరించాలని కార్మికులు బైకు ర్యాలీ



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) అక్టోబర్ 25**

కావలి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్య పరిష్కరించాలని కోరుతూ శనివారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేశారు. మున్సిపల్ కార్మికులకు అప్పటి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కారుణ్య మరణాలను అమలు చేయాలని, మరణించిన రిటైర్డ్ అయిన కార్మికులు కుటుంబాలకు ఉద్యోగం ఇవ్వాలని, డైలీ వేజ్ లో పనిచేస్తున్న కార్మికులను ఔట్సోర్సింగ్ లో తీసుకోవాలని, థర్డ్ పార్టీ వ్యవస్థను రద్దు చేయాలని, ఐ ఆర్ ,పిఆర్సి, ప్రకటించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించాలని లేకుంటే నవంబర్ 3న సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లి అంకయ్య, కార్యదర్శి టి వెంకటేష్, ఏఐటీయూసీ నాయకులు వై రవి, పి శ్రీను, సిపిఐ నాయకులు దమ్ము దుర్గా బాబు, ఎం వెంకటేశ్వర్లు, చేవూరు కొండయ్య , గుంజి శ్రీను, రాజేష్, వినోద్ , తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి : బబర్దస్త్ టీమ్



**పలమనేరు,పెన్ పవర్ అక్టోబరు 25**

మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని బబర్దస్త్ టీమ్ సభ్యులు విద్యార్థులకు సూచించారు.మండల కేంద్రంలోని సాయినగర్ నందున్న ఎంవీఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం జబర్దస్త్ టీం సందడి చేశారు. కార్యక్రమంలో జబర్దస్త్ కమిడియన్ సద్దాం,ఫోక్ సింగర్ నవదీప్,ఫన్ బకెట్ సినిమా డైరెక్టర్ ప్రభు దుమ్ము ఓ చిత్ర నిర్మాణంలో బాగంగా పలమనేరులో చిత్రీకరణకు వచ్చారు.ఈసందర్భంగా ఎంవీఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. విద్యార్థులకు మంచి వినోదాన్ని పంచిపెట్టారు, అలాగే డ్రగ్స్ కి వ్యసనాలకు దూరంగా ఉండాలని,చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకొని రావాలని విద్యార్థులకు సూచించారు.అనంతరంజబర్దస్త్ టీంని కళాశాల కరెస్పాండెంట్ ఎంవీఆర్ రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో జబర్దస్త్ టీంతో పాటు,నేషనల్ హ్యూమన్ రైట్స్ సెక్రెటరీ మాదీష్,కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మిసుధ, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ మద్యపాన నివారణ - ప్రజా భద్రతపై అవగాహన.. ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పిలుపు





**గూడూరు, పెన్ పవర్, అక్టోబర్,25**

గూడూరు పట్టణంలోని గౌడ వైన్స్ షాపులో అక్రమ మద్యపాన నివారణ, ప్రజా భద్రత ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ పాల్గొని ప్రజలకు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్" ద్వారా మద్యం నాణ్యత తెలుసుకుని కొనుగోలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. %తాడేపల్లి ప్యాలెస్‌లోనే కల్తీ మద్యం ఫార్ములా రూపొందించబడిందని, గత ప్రభుత్వం లిక్కర్ మాఫియాను నడిపి వేల కోట్ల రూపాయలు దోచుకుందని ఆరోపించారు. గత పాలనలో విషపూరిత మద్యం వల్ల వేల మంది మృతి చెందారని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చట్టవిరుద్ధ మద్యం తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటోందని, అనుమానాస్పద కేంద్రాలపై దాడులు చేసి పలువురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కల్తీ మద్యం నిరోధానికి ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసినట్లు, ప్రజల భద్రత కోసం "ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్" ప్రారంభించామని చెప్పారు. తదేకంగా బెల్ట్ షాప్‌లపై చెక్ పెట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై రూ.5 లక్షల వరకు జరిమానాలు విధిస్తున్నామని వివరించారు.

